**MEDICAL CAMP HEART & KIDNEY PROBLEMS,BLOOD, SUGAR AND ECG TESTS.**
**(TEACHING STAFF & NON-TEACHING STAFF) organised by**
**NSS units in Collabriation with Andhra Hospitals**
**2ND JULY,2022 ,9th,JULY, 2022, 16TH JULY, 2022 & 23RD JULY,2023.**

Kakaraparthi Bhavanarayana College Principal Dr. V. Narayana Rao said that youth should avoid eating fast foods or junk food to maintain good health. In association with Andhra Hospitals, NSS Units organised a mega medical camp in the premises of the college on four Saturdays i e on 2nd July,2022 for Teaching Staff and on 16th July, 2022 for Non-Teaching Staff. On this occasion, Dr. V Narayana Rao said that due to the change in life style of the people, the immunity in a person has been weakened and diseases are spreading. He said that physical labor has been reduced completely. They should take nutritious food along with regular exercise. Andhra Hospitals Director (Admin) Sri Kamineni Achyutbabu said that good health can be achieved by making changes in lifestyle and eating nutritious food. He said that if the student do physical activity along with proper diet discipline, they do not get any diseases. He said that the college plays a good role in social service programs of NSS departments. He appreciated the college Management for their cooperation. College Vice Principals Dr.M Venkateswara Rao and Sri PL Ramesh participated in this program. NSS POs Sri V Seshagiri Rao, Sri D Pawan kumar and Sri N. Sambasiva Rao supervised the programme.

PHOTOS



PHOTOS


NATIONAL
SERVICE SCHEME
(NSS UNITS)
(AUTONOMOUS)


NATIONAL
SERVICE SCHEME
(NSS UNITS)
NAAC 'A' GRADE - Cycle 3
Band Performer in ARIIA
BHAVANARAYANA COLLEGE
(AUTONOMOUS)
SKPVV
INSTITUTIONS

PAPER CUTTINGS

ABN ఆంధ్రజ్యోతి

## ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉండండి

మెడికల్ క్యాంప్‌లో కేబీఎన్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు

**వన్‌టౌన్, జూలై 16:** ఫాస్ట్‌ఫుడ్, జంక్‌ఫుడ్‌లకు, ఆధునిక జీవనశైలికి దూరంగా ఉండి ఆరోగ్యాలను కాపాడుకోవాలని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రా ఆసుపత్రి సహకారంతో శనివారం మెగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కళాశాల అధికారులు

ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. వాతావరణ అస్తవ్యస్త మార్పులతో రోగ నిరోధక శక్తి తగ్గుతుందన్నారు. తమ కళాశాల సిబ్బంది, విద్యార్థుల సౌకర్యార్థం మెగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించినట్లు తెలిపారు. ఆంధ్రా ఆసుపత్రి అడ్మిన్ డైరెక్టర్ కామినేని అచ్యుత బాబు మాట్లాడుతూ, జీవనశైలిలో మార్పులు చేసుకుంటే ఆరోగ్యం సొంతమవుతుందన్నారు. కళాశాల యాజమాన్యం, ఎన్ఎస్ఎస్ విభాగాలు సామాజిక సేవలు అందించడంలో ముందంజలో ఉంటున్నాయన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ ఎం. వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ అధికారులు వీఎస్‌రావు, డి. పవన్‌కుమార్, ఎస్.సాంబశివరావు పాల్గొన్నారు.

Date : 17/07/2022 EditionName : NTR VIJAYAWADA(NTR VIJAYAWADA MAIN) PageNo : 7

## 165 మందికి వైద్య పరీక్షలు



**వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ):** ఫాస్ట్‌ఫుడ్ అలవాట్లను విద్యార్థులు దూరంగా ఉంచాలని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణ రావు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రా హాస్పిటల్స్ సౌజన్యంతో మెగా వైద్యశిబిరాన్ని కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. 165 మందికి కిడ్నీ, గుండెకు సంబంధిచిన వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి కారణంగా ఆహార అలవాట్లు పూర్తిగా మారిపోయాయన్నారు. శారీరక శ్రమ పూర్తిగా తగ్గిపోయిందన్నారు. తత్ఫలితంగా ప్రజల్లో వ్యాధి నిరోధక శక్తి దిగజారిపోయిందన్నారు. వ్యాధుల పట్ల అవగాహన కల్పించుకొని వాటికి దూరంగా ఉండేలా జీవనాన్ని కొనసాగించాలన్నారు. ఆంధ్రా హాస్పిటల్స్ డైరెక్టర్ (అడ్మిన్) కామినేని అచ్యుత్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజులో కొద్దిసేపు వ్యాయామానికి సమయాన్ని కేటాయించాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ ఎం. వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్ పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు వీఎస్ రావు, డీ పవన్‌కుమార్, ఎన్.సాంబశివరావు పర్యవేక్షించారు.

సాక్షి విజయవాడ సిటీ Sun, 17 July 2022 https://epaper.sakshi.co

ఈనాడు epaper.eenadu.net

## ఆహారపు అలవాట్లలో మార్పులతో అనారోగ్య సమస్యలు

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పులతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ వి.నారాయణరావు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆంధ్రా హాస్పటల్స్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో శారీక శ్రమ తగ్గిందన్నారు. ఫాస్ట్‌ఫుడ్, జంక్‌ఫుడ్ వంటి వాటికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆంధ్రా హాస్పటల్స్ డైరక్టర్ (అడ్మిన్) కామినేని అచ్యుత్‌బాబు



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రిన్సిపల్ నారాయణరావు, పక్కనే డాక్టర్ అచ్యుత్‌బాబు, అధ్యాపకులు

కళాశాల వైస్‌ప్రిన్సిపల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్.రమేష్, వీ.ఎస్.రావు, పవన్‌కుమార్, సాంబశివరావు పర్యవేక్షించారు.

వైద్య సేవలు అందించారు. శిబిరాన్ని

Date : 17/07/2022 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI NTR ) PageNo : 05

# అవగాహనతో ఆరోగ్య సమస్యలు దూరం

**విజయవాడ పశ్చిమ జులై 2 : -(వార్తా ప్రభ ప్రతినిధి)** అవగాహన పెంచుకోవటం ద్వారా ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని కాకరపర్తి భావనారాయణ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఆంధ్రా హాస్పిటల్స్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపును ఆ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు.




ఈ సందర్భంగా అనంతరం తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ ప్రజల జీవన విధానం దిగజారటం వలనే కరోనా వంటి వ్యాధులు విలయతాండవం చేశాయన్నారు. మారుతున్న జీవనశైలి కారణంగా ఆహార అలవాట్లు పూర్తిగా మారిపోయాయన్నారు. శరీరక శ్రమ పూర్తిగా తగ్గిపోయిందన్నారు. తత్ఫలితంగా ప్రజల్లో వ్యాధి నిరోధక శక్తి దిగజారిపోయిందన్నారు. నిత్యం వ్యాయమం చేయటంతో పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. వ్యాధుల పట్ల అవగాహన కల్పించుకొని వాటికి దూరంగా ఉండే విధంగా జీవనాన్ని కొనసాగించాలన్నారు. తమ కళాశాల సిబ్బంది, విద్యార్థుల సౌకర్యార్థం ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రా హాస్పిటల్స్ డైరెక్టర్ (అడ్మిన్) కామినేని అచ్యుత్‌బాబు మాట్లాడుతూ జీవనశైలిలో మార్పులు తీసుకొచ్చి వాటిని కొనసాగించటం ద్వారా మంచి ఆరోగ్యం సొంతమవుతుందన్నారు. సరైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సరైన ఆహార క్రమశిక్షణతో పాటుగా శారీరకశ్రమ చేస్తున్నప్పుడు ఎటువంటి వ్యాధులు దరిచేరన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల సామాజిక సేవా కార్యక్రమాల్లో చక్కని పాత్ర పోషిస్తుందన్నారు. కళాశాల యజమాన్యం చక్కని సేవలందిస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్‌ప్రిన్సిపాల్స్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్‌లు అధ్యక్షత వహించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు వీఎస్‌రావు, డీ పవన్‌కుమార్‌లు పర్యవేక్షించారు.

ఈనాడు
epaper.eenadu.net

# అవగాహనతో ఆరోగ్య సమస్యలు దూరం

చిట్టినగర్, న్యూస్‌టుడే: వ్యాధులపై అవగాహన పెంచుకుంటే వాటిని నయం చేయవచ్చని కేబీఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాస్ అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఆంధ్రా ఆసుపత్రుల సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన విధానంలో చోటుచేసుకున్న మార్పులతోనే కరోనా వంటి వ్యాధులు విలయతాండవం చేస్తున్నాయని పేర్కొన్నారు. శారీరక శ్రమ తగ్గిపోవడం, వ్యాధి నిరోధకశక్తి సన్నగిల్లడం, పౌష్టికాహారం సక్రమంగా తీసుకోకపోవడం వల్లే ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. వైస్ ప్రిన్సిపల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్.రమేష్, ఎన్ఎస్ఎస్ పీవో ఏఎస్‌రావు తదితరులు పర్యవేక్షించారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కళాశాల కార్యదర్శి శ్రీనివాస్

Date : 03/07/2022 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 05

ABN
ఆంధ్రజ్యోతి

వాణి జనసేన భరోసా జరుగుతుందన్నారు.

# అవగాహనతో ఆరోగ్య సమస్యలు దూరం

## ● కేబీఎన్ కాలేజీ కార్యదర్శి తూనికుంట్ల

**వన్‌టౌన్ :** అవగాహన పెంచుకోవటం ద్వారా ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని కాకరపర్తి భావనారాయణ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఆంధ్రా హాస్పిటల్స్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపును ఆ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిబ్బంది, విద్యార్థుల సౌకర్యార్థం శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రా హాస్పిటల్ (అడ్మిన్) కామినేని అచ్యుత్ బాబు మాట్లాడుతూ జీవనశైలిలో మార్పులతో మంచి ఆరోగ్యం సొంతమవుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పీవో వీఎస్ రావు, డి.పవన్‌కుమార్ పర్యవేక్షించారు.



మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న ఆంధ్రా హాస్పిటల్ బృందం

Date : 03/07/2022 EditionName : NTR VIJAYAWADA(NTR VIJAYAWADA MAIN) PageNo : 15

# ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని సరైన జీవన విధానాన్ని కొనసాగించాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఆంధ్రా హాస్పిటల్స్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతరం తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ జీవనశైలి కారణంగా ఆహార అలవాట్లు పూర్తిగా మారిపోయాయన్నారు. శారీరక శ్రమ పూర్తిగా తగ్గిపోయిందని చెప్పారు. ప్రజల్లో వ్యాధి నిరోధక శక్తి దిగజారిపోయిందని తెలిపారు. దీని వల్ల అనేక వ్యాధులు చుట్టుముడుతున్నాయని చెప్పారు. నిత్యం వ్యాయామం చేయటంతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. వ్యాధుల పట్ల అవగాహన కల్పించుకొని వాటికి




వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

దూరంగా ఉండే విధంగా జీవనాన్ని కొనసాగించాలన్నారు. తమ కళాశాల సిబ్బంది, విద్యార్థుల సౌకర్యార్థం ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రా హాస్పిటల్స్ డైరెక్టర్ (అడ్మిన్) కామినేని అచ్యుత్‌బాబు మాట్లాడుతూ జీవనశైలిలో మార్పులు తీసుకొచ్చి వాటిని కొనసాగించటం ద్వారా మంచి ఆరోగ్యం సొంతమవుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్‌లు, ఎన్ఎస్ఎస్ పీవోలు వీఎస్‌రావు, డి.పవన్‌కుమార్ అధ్యక్షత వహించారు.

సాక్షి విజయవాడ సిటీ Sun, 03 July 2022
https://epaper.sakshi.com/c/68983229

విశాలాంధ్ర

# అవగాహనతో ఆరోగ్య సమస్యలు దూరం




విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అవగాహన పెంచుకోవటం ద్వారా ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని కాకరపర్తి భావనారాయణ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఆంధ్రా హాస్పటల్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపును ఆ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ ప్రజల జీవన విధానం దిగజారటం వలనే కరోనా వంటి వ్యాధులు విలయతాండవం చేశాయన్నారు. మారుతున్న జీవనశైలి కారణంగా ఆహార అలవాట్లు పూర్తిగా మారిపోయాయన్నారు. శరీరక శ్రమ పూర్తిగా తగ్గిపోయిందన్నారు. తత్ఫలితంగా ప్రజల్లో వ్యాధి నిరోధక శక్తి దిగజారిపోయిందన్నారు. నిత్యం వ్యాయమం చేయటంతో పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. వ్యాధుల పట్ల అవగాహన కల్పించుకొని వాటికి దూరంగా ఉండే విధంగా జీవనాన్ని కొనసాగించాలన్నారు. తమ కళాశాల సిబ్బంది, విద్యార్థుల సౌకర్యార్థం ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రా హాస్పిటల్స్ డైరెక్టర్(అడ్మిన్) కామినేని అచ్యుత్‌బాబు మాట్లాడుతూ జీవనశైలిలో మార్పులు తీసుకొచ్చి వాటిని కొనసాగించటం ద్వారా మంచి ఆరోగ్యం సొంతమవుతుందన్నారు. సరైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్‌లు అధ్యక్షత వహించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు వీఎస్‌రావు, డీ.పవన్‌కుమార్‌లు పర్యవేక్షించారు.

Date: 03/07/2022, Edition: 100(Krishna), Page: 2
Source : https://epaper.visalaandhra.com/